## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



ఆకునూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, మహిళలు

సైదాపూర్, నవంబర్11: మండలకేంద్రంతో పాటు, ఆకునూర్, గొల్లగూడెం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆకునూర్‌లో ఎంపీటీసీ బద్దిపడిగా అనితారవీందర్‌రెడ్డి, మండల నాయకుడు ముత్యాల వీరారెడ్డి, నాయకులు బద్దిపడిగ రవీందర్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు పొడిశెట్టి శ్యాం, మహిళలు ఇంటింటికీ వెళ్లి, కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. గొల్లగూడెంలో సర్పంచ్ బత్తుల కొమురయ్య, నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ, ముద్దమల్ల సుధాకర్, పోలు ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు ఈదుల కంటి అనిత, అనిత, ప్రమీల, నాయకులు కొల్ల శంకర్‌రెడ్డి, రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## 'బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం'

సైదాపూర్, నవంబర్ 11: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని గౌడ సంఘం జిల్లా నాయకుడు అనగోని వీరన్నగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలు అబివృద్ధి బాట పట్టాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని తెలిపారు.

# గడపగడపకూ వెళ్లి.. ఓటు అభ్యర్థిస్తూ



ఉల్లంపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 11: హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ తరపున నాయకులు శనివారం గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. చిగురుమామిడిలో ఎంపీపీ కొత్త వినీత, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, గ్రామాధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మహిళా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, ఉప సర్పంచ్ ముక్కెర పద్మ, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు సర్వర్ పాషా, మండల నాయకులు బెజ్జంకి రాంబాబు, బెజ్జంకి అంజయ్య, ముక్కెర సదానందం ఇంటింటికీ వెళ్లి, పథకాలు వివరించి ప్రజలను ఓటు అభ్యర్థించారు. ముదిమాణిక్యంలో గ్రామాధ్యక్షుడు బోయిని రమేశ్, సర్పంచ్ జక్కుల రవి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, నాయకులు చెప్యాల నారాయణరెడ్డి, జక్కుల బాబు, ముంజ వెంకన్న, ఉల్లంపల్లిలో గ్రామాధ్యక్షుడు రావుల వెంకటయ్య, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీ మూర్తి మల్లయ్య, రాజు, పత్తెం రాజు, కోల సాయిలు, సింగరయ్య, తిరుపతి, పోచయ్య ఓటర్లను కలిసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బొమ్మనపల్లిలో గ్రామాధ్యక్షుడు కత్తుల రమేశ్, సర్పంచ్ కానుగంటి భూమిరెడ్డి, ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ తాడ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ పెండ్యాల శారద, రామంచలో గ్రామాధ్యక్షుడు గిట్ల తిరుపతిరెడ్డి, ఆర్‌బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ సిద్దెంకి రాజమల్లు, గుంటి తిరుపతి, రేకొండలో గ్రామాధ్యక్షుడు బిల్ల వెంకట్ రెడ్డి, ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ చాడ వేణుమాధవ్, మాజీ అధ్యక్షుడు నల్ల రాజేందర్ రెడ్డి, మామిడి రాజేశ్వరి, గడ్డం అనిల్, వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబార్ కొమురయ్య, సిం గిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, తదితరులు పలు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే పొన్నం చార్జిషీట్ డ్రామాలు

- **నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి**

హుస్నాబాద్, నవంబర్ 11 : హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అబద్ధపు ప్రచారం చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వివిధ మండలాల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్‌లో ఇలాంటి అబద్ధపు ప్రచారాలు, తప్పుడు మాటలు చెబితే అక్కడి ప్రజలు తరిమి కొడితే హుస్నాబాద్‌కు వచ్చి మోసం చేయాలని పొన్నం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్‌లో నాలుగుసార్లు ఓడిపోయి ఈసారి కూడా ఇక్కడ ఓడిపోతాననే భయంతోనే ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌పై చార్జిషీట్ విడుదల అంటూ కొత్త డ్రామాలు మొదలు పెడుతున్నారని ఆరోపించారు. ఎంపీగా హుస్నాబాద్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వని పొన్నం నియోజకవర్గంలో రూ.5వేల కోట్లకుపైగా జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గౌరవెల్లి రిజర్వాయర్ పూర్తి కాలేదనే అసత్య ప్రచారం చేస్తున్న పొన్నం ప్రభాకర్‌కు గోదావరి నీళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నిస్వార్థ ప్రజాసేవ చేస్తున్న నాయకుడిపై బుదజల్లి గెలవాలనే కుట్రలు చేస్తే ప్రజలు కర్రుకాల్చి వాతపెడతారని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య, శ్రీనివాస్, విజయభాస్కర్, హరీశ్, గద్దల రమేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు

**గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్**



భీమదేరవపల్లి మండలం నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి

హుస్నాబాద్, నవంబర్ 11: బీఆర్ఎస్‌లోకి వివిధ పార్టీల నుంచి చేరికల జోరు కొనసాగుతున్నాయి. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో హుస్నాబాద్, అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్, గట్లనర్సింగాపూర్ గ్రామాల నుంచి 150మంది గులాబీ కండువా కప్పుకున్నారు. అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల నుంచి 100మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో హుస్నాబాద్, భీమదేవరపల్లి ఎం పీపీలు లకావత్ మానస, అనిత, జడ్పీటీసీలు భూక్యా మంగ, రవీందర్, నాయకులు తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ పర్యటన

హుస్నాబాద్, నవంబర్ 11: ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా శనివారం హుస్నాబాద్‌లో పర్యటించారు. హుస్నాబాద్ పట్టణంలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టు పక్కల ప్రదేశాలు, భద్రతా చర్యలపై పోలీస్ నోడల్ అధికారి, ఏసీపీ సతీశ్‌తో సమీక్షించారు. ఎన్నికలకు సంబంధించిన భద్రతా చర్యలతోపాటు ఏ ఇతర సమాచారమైనా తన నంబర్ 8712667309కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆయన వెంట సీఐ ఎర్రల కిరణ్, ఎస్సైలు మహేశ్, వివేక్, సిబ్బంది ఉన్నారు.




హుస్నాబాద్ ఆరోవార్డులో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను అందజేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

## అభివృద్ధి ప్రదాత సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

హుస్నాబాద్ టౌన్/అక్కన్నపేట/కోహెడ, నవంబర్ 11 : అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని ఆరో వార్డులో మాజీ కౌన్సిలర్ ఇంద్రాల సారయ్య ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కన్నపేటతోపాటు గౌరవెల్లి, రేగొండ, బొడిగపల్లి, నందారం, గండిపల్లి తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు.

కోహెడ మండలంలోని పరివేద గ్రామ రజకులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. శనివారం గ్రామంలో మండల అధ్యక్షుడు మహేందర్ నాయకులు పొన్నాల లక్ష్మణ్, లింగం, గీతాంజలి, అంజయ్య, జాలిగాం శంకర్, రజకులతో సమావేశమయ్యారు.



అక్కన్నపేట: మండల కేంద్రంలో కిట్స్ కళాశాల అధ్యాపకులను కలిసి ప్రచారం చేస్తున్న సాంబరాజు

## ముదిరాజ్ కులస్తులంతా సతీశన్న వెంటే..

**ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ అధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్‌ముదిరాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ ముదిరాజ్

హుస్నాబాద్, నవంబర్ 11 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ముదిరాజ్‌లు బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ వెంటే ఉంటామని, ఎన్నికల్లో ఆయన గెలుపుకోసం పాటుపడతామని ముదిరాజ్ మహాసభ అన్ని మండలాల అధ్యక్షులు ఏకగ్రీవంగా తీర్మానించారు. శనివారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుల సమావేశం జరిగింది. సమావేశంలో ఎన్నికల్లో సతీశ్‌కుమార్‌కే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ అధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో ఆయా మండలాల్లో సతీశన్నకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసేందుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు ఐలయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు శ్రీనివాస్, రాజయ్య, ప్రవీణ్, భిక్షపతి, యామ రాము, వేముల శ్రీనివాస్, సన్నీళ్ల వెంకటేశ్, పెసరు రాజేశం, కాశబోయిన యాదగిరి, జనవేని శ్రీనివాస్, పెండెల జగదీశ్, పొన్నవేని అంజయ్య పాల్గొన్నారు.

## 'మోసం చేసేందుకే మోదీ బహిరంగసభ'

హుస్నాబాద్, నవంబర్ 11 : అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని పదేండ్ల కింద ఇచ్చిన హామీని ఇప్పటి వరకు నెరవేర్చకుండా ఇప్పుడు మాదిగలు, ఉపకులాలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్‌లో బహిరంగసభ పెట్టడం ఎంత వరకు సమంజసమని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ ప్రధాన కార్యదర్శి కాదాసు థామస్ ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాలను మరోసారి మోసం చేసేందుకే నరేంద్రమోదీ బహిరంగసభ నిర్వహించారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎనిమిదేండ్ల క్రితం ఎస్సీల వర్గీకరణ బిల్లును ఆమోదించి సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, అయినా బీజేపీ ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ చేయలేదని ఆరోపించారు. మళ్లీ ఎన్నికలు రావడంతో తెలంగాణలోని మాదిగలు, ఉపకులాలను మభ్యపెట్టేందుకు శనివారం బహిరంగ సభపెట్టి హాజరయ్యారన్నారు. మోదీకి దమ్ముంటే పార్లమెంటులో బిల్లుకు ఆమోదం తెలిపాక సభపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, మోదీ కుట్రలను మాదిగ సమాజం నమ్మవద్దని పిలుపునిచ్చారు.